నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## కర్నూలు | నంద్యాల
శనివారం | 30 నవంబరు 2024 పేజీలు 8

### అహోబిలంలో
# ఘనంగా స్వాతి వేడుకలు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి జన్మనక్షత్రమైన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. నల్లమల అరణ్యంలో వెలసిన నవనరసింహులకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తెల్లవారుజాము న నుండే నవనారసింహులను దర్శించుకునేందుకు కాలినడకన తరలివెళ్లారు. జ్వాలా,అహోబిల, మాలోల క్రోడా, కారంజ భార్గవ, యోగానంద, చిత్రపట,పావన నరసింహస్వాములను మిగతా 2లో



- రాజకీయాలకు అతీతంగా దైవ కార్యక్రమాలు జరగాలి
- రాష్ట్ర స్థాయిలో ఇస్తేమా జరగడం సంతోషం
- సమస్యలు తలెత్తకుండా ఇస్తేమా జయప్రదం చేయాలి
- ప్రభుత్వం తరుపున అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం
- అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి సహకరించాలి
- జనవరి 7,8,9 తేదీలలో జరిగే ఇస్తేమాను బాధ్యతగా జయప్రదం చేయండి
- సమస్యలు ఉంటే అధికారులకు తెలియజేయాలి
- వాలంటీర్ వ్యవస్థతో ఇస్తేమా సక్రమంగా నిర్వహించాలి
- ఇస్తేమా జరిగే ప్రాంతాన్ని ,పనులను పరిశీలించిన మంత్రి,ఎమ్మెల్యే,కలెక్టర్,ఎస్పీ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** శ్రీశైలం నియోజకవర్గ కేంద్రం ఆత్మకూరు పట్టణంలో ఉమామి తబ్లిగ్ ఇజ్‌తెమా జరగడం శుభపరిణామమని, ఇది ఆత్మకూరు ప్రాంత ప్రజలపై అల్లాకు ఉన్న దయే అని రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫారూక్, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, కలెక్టర్ రాజకుమారి, ఎస్పి రాణా అధిరాజ్ సింగ్‌లు అన్నారు. శుక్రవారం పట్టణ శివార్లలోని దోర్నాల రోడ్డులో జరిగే ఇజ్‌తెమా జరుగు స్థలాన్ని, పనులను మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పిలు పరిశీలించారు. మిగతా 2లో

### ఆత్మకూరులో ఇస్తేమా జరగడం
# శుభపరిణామం



ముస్లీం సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఎన్ఎండి ఫారూక్



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల క్షేత్రంలో కార్తీక భక్తుల రద్దీతో సందడి వాతావరణం నెలకొంది.కార్తీక దీపారాధనలతో మల్లన్న సన్నిధి శోభిల్లుతోంది. ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు పొరుగు రాష్ట్రాల భక్తులు సైతం అధిక సంఖ్యలో తరలివస్తుండడంతో క్షేత్రంలో కార్తీక రద్దీ కొనసాగుతోంది.కార్తీక మాసం చివరి వారం కావడంతో భక్తుల తాకిడి దృష్ట్యా దేవస్థానం అధికారులు ముందస్తు ప్రణాళికను అమలు చేస్తూ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల ఉభయదేవాలయాలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వామిఅమ్మవార్ల దర్శన భాగ్యం కలిగేలా చర్యలు చేపట్టారు.భక్తులు వేకువజామునే పవిత్ర పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామి,అమ్మవార్లలను దర్శించుకుని కార్తీక దీపాలను వెలిగించి మొక్కులను తీర్చుకుంటున్నారు.కార్తీక మాసం సందర్భంగా ప్రతిరోజు ఆలయ మిగతా 2లో

- శ్రీశైలంలో కార్తీక భక్తుల సందడి
- కొనసాగుతోన్న భక్తుల రద్దీ .. శోభిల్లుతోన్న మల్లన్న సన్నిధి
- చివరి వారానికి కార్తీక మాసోత్సవాలు

# కార్తీక పరవశం..!



### జుర్రేరు వాగు ప్రక్షాళనకు
# శ్రీకారం చుట్టిన మంత్రి బీసీ

- మొదటి విడత కింద రూ. 19.70 లక్షలతో 7.5 కిలోమీటర్ల మేర వాగు శుభ్రం
- అకస్మాత్తుగా వరదలు వస్తే జుర్రేరు వాగు అపరిశుభ్రతతో బనగానపల్లె పట్టణంలో నీరు చేరే ప్రమాదం ఉంది..
- వైసీపీ ప్రభుత్వ అశ్రద్ధతో కలుషితంగా మారిన జుర్రేరు వాగు
- జుర్రేరు వాగు పరిధిలో స్థలాల దురాక్రమణలను ప్రోత్సహించిన మాజీ ఎమ్మెల్యే..
- బనగానపల్లె ప్రజల రుణం తీర్చుకుంటా..
- రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

6లో



పూజలు చేసి పనులను ప్రారంబిస్తున్న దృశ్యం

## మహానందీశ్వరుడికి ఘనంగా లక్ష బిల్వార్చన

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్య క్షేత్రంలో వెలసిన శ్రీ మహానందీశ్వర స్వామివారికి ఘనంగా లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం వేదపండితులు రవిశంకర అవధాని, నాగేశ్వరశర్మ, ఆంజనేయ అవధాని, హనుమంతు శర్మలతో పాటు మిగతా 7లో



మహానంది క్షేత్రంలో శంఖ పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## మల్లన్న సేవలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మల్లికార్జునరావు



జడ్జి దంపతులకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్టి టి.మల్లికార్జునరావు శుక్రవారం దర్శించుకున్నారు .కార్తీకమాసం సందర్భంగా దర్శనార్థమై వేకువజామునే ఆలయ రాజగోపురం వద్దకు ఆలయ రాజగోపురం వద్ద జడ్జి దంపతులకు ఆలయ మిగతా 2లో

## మల్లన్న సేవలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మల్లికార్జునరావు

(మొదటి పేజి తరువాయి)

అధికారులు, అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. ఈసందర్భంగా వారు శ్రీస్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.ప్రత్యేక పూజలు తదుపరి అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచలు వల్లించగా దేవస్థానం ఈవో చంద్రశేఖర్ ఆజాద్ శేష వస్త్రం,లడ్డూ ప్రసాదాలు, జ్ఞాపికతో సత్కరించారు.కార్యక్రమంలో ఆత్మకూరు న్యాయమూర్తి తోపాటు శ్రీశైలం సీఐ ప్రసాదరావు తదితరులు ఉన్నారు.

## టమోటా జ్యూస్ ఫ్యాక్టరీకి స్థలం కేటాయింపు



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు స్థలం కేటాయించినట్లు తహశీల్దార్ రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ, టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ కొరకు దూదేకొండ రెవిన్యూ పరిధిలో ఉన్న కనకదిన్నె గ్రామంలో 63 సర్వే నెం.లో ప్రభుత్వం భూమిలో రెండున్నర ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించి నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో హోసూరు గ్రామం ప్రాంతంలో కేటాయించారు. అయితే జ్యూస్ ఫ్యాక్టరీకి కేటాయించిన స్థలం సరిపోకపోవడంతో దూదేకొండ రెవిన్యూ పరిధిలో ప్రభుత్వం కేటాయించిందని, దీని వలన చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలకు వలసలు వెళ్లకుండా ఉపాధి దొరుకుతుందన్నారు.

## సాయిబాబా ఆలయ నిర్మాణానికి రూ.1,00,116లు విరాళం

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** పట్టణ సమీపంలోని 44వ నెంబర్ జాతీయ రహదారి పక్కన నూతనంగా నిర్మిస్తున్న సాయిబాబా ఆలయ నిర్మాణానికి లద్దగిరి గ్రామ సర్పంచ్ హనుమంతు రూ.1,00,116లు విరాళం అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. శుక్రవారం పట్టణంలోని ఎంఎస్ ఆర్ కార్యాలయం నందు సాయి కమిటీ సభ్యులు ఏపి సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి, చాటకొండ శ్రీనివాసులులకు సర్పంచ్ హనుమంతు నగదు అందజేశారు. ఈ సందర్భంగా లద్దగిరి హనుమంతును కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కందుకూరి పార్థ, కొండా సురేష్, ఆలా మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కమిటీ సభ్యులకు విరాళం అందిస్తున్న సర్పంచ్ హనుమంతు

## ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్‌:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆశావర్కల జీతాలను పెంచుతామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని సమస్యలన్నీ పరిష్కరిస్తామని చంద్రబాబు నాయుడు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు లక్ష్మీదేవి, ఆశా యూనియన్ జిల్లా నిర్మాణ బాధ్యులు శివ బాలకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం కొలిమిగుండ్ల మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలుగా గర్భవతులకు సేవలందిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న సంక్షేమ పథకాలను ఆరోగ్య సూత్రాలను క్షేత్రస్థాయిలో ప్రజల ఆరోగ్య సూత్రాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి సర్వేల రూపంలో తీసుకెళ్లి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక భూమిని పోషిస్తున్న ఆశా కార్యకర్తలపైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న, ఎం. కంబగిరి, స్వామి, చంటి, నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల సిఐ అవగాహన



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సిఐ

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం జరుగుతున్న ఆధునీక సైబర్ నేరాల పట్ల మంత్రాలయం సిఐ రామాంజులు అవగాహన కల్పించారు. శుక్రవారం మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యక్తిగత వివరాలను అపరిచిత వ్యక్తులకు ఇవ్వకూడదన్నారు. బ్యాంకు ఖాతా, ఆధార్, పాన్ ఓటిపి వంటి వేరే అపరిచిత వ్యక్తులకు తెలియజేయరాదన్నారు. తెలియని లింక్‌పై క్లిక్ చేయవద్దని, రుణాల యాప్‌ను ఆన్‌లైన్ ఉన్నవాటిని నమ్మవద్దన్నారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్ లిఫ్ట్ చేయవద్దన్నారు. డిజిటల్ అరెస్టు అనేది చట్టంలో లేదన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు తెలియజేస్తూ, వాటికి సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం ఎస్.ఐ పరమేష్ నాయక్, మాధవరం ఎస్.ఐ విజయ్ కుమార్, ఆర్టీఓ, పాల్గొన్నారు.

## బోరింగ్ రిపేరీ చేయించండి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** 11వ వార్డు చాంద్‌బడలో బోరింగ్ చెడిపోయిందని, దానిని త్వరితగతిన రిపేరీ చేయాలంటూ ఎస్‌డీపీఐ నాయకులు 11వ వార్డు సచివాలయ అడ్మిన్ సెక్రటరీ మగ్బుల్ హుస్సేన్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌డీపీఐ బ్రాంచ్ ప్రసిడెంట్ రియాజ్ మాట్లాడుతూ వార్డులో సిమెంట్ రోడ్డు వేయడం వల్లన బోరింగ్ చెడిపోయిందని, త్వరితగతిన రిపేరి చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ షెహెల్, తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక పరవశం..!



(మొదటి పేజి తరువాయి)

ధ్వజస్తంభానికి ఆకాశదీపాన్ని ప్రత్యేక పూజలు నిర్వహించి ఏర్పాటు చేస్తున్నారు. స్వామి, అమ్మవార్ల దర్శనాలు, ఆర్జిత సేవల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆయా విభాగాల అధికారులు ప్రత్యేక విధులతో తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఉభయదేవాలయ వేళల్లో మార్పునకు అనుగుణంగా తెల్లవారు జామున 3.30 గంటలకే ఆలయ ద్వారాలు తెరచి స్వామి అమ్మవార్లకు దేవస్థాన సర్కారీ సేవలు నిర్వహించి తదుపరి భక్తులకు దర్శనాలు,ఆర్జిత సేవలకు వీలు కల్పిస్తున్నారు.కార్తీక మాసం ముగుస్తుండటంతో రద్దీ పెరుగుతోన్న నేపథ్యంలోఉచిత,శీఘ్ర, అతిశీఘ్ర దర్శన క్యూలైన్లు భక్తులతో నిండిపోతున్నాయి.ఈ క్రమంలో అధిక సంఖ్యలో భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు అంచనా రద్దీని దృష్టిలో ఉంచుకుని స్వామిఅమ్మవార్ల దర్శనార్థం అధిక సమయం పాటు వేచి ఉన్న భక్తులకు ఉపశమనార్థం క్యూలైన్లోని భక్తులకు అల్పాహారం, త్రాగు నీరు అందజేశారు.

**సాంస్కృతిక కార్యక్రమాలు :** కార్తీకమాసోత్సవాల సందర్భంగా శ్రీశైల దేవస్థానంలో పలు ధార్మిక,సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తు



న్నారు. ఆలయ దక్షిణ మాడవీధుల్లోని నిత్య కళారాధన వేదిక వద్ద ప్రతిరోజు సాయంత్రం హరికథ, బుర్రకథ,సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం,భక్తిరంజని లాంటి కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

**దేవస్థానానికి రూ.9 లక్షల విరాళాలు :** శ్రీశైల దేవస్థానానికి శుక్రవారం పలువురు భక్తులు రూ.9 లక్షల విరాళాలను సమర్పించారు.భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న శాశ్వత అన్న ప్రసాద వితరణ పథకానికి, గో సంరక్షణ పథకానికి హైదరాబాద్ కు చెందిన అల్లం శ్రీనివాస రావు రూ.5,00,116 విరాళాన్ని అందజేశారు.అలాగే అన్నదాన పథకానికి హైదరాబాద్కు చెందిన భారతి రూ.1,01,116,గ్రీష్మ సాయి శ్రీ రూ.1,00,116,శ్రీకాంత్ రెడ్డి 1,01,116,గుంటూరుకు చెందిన నాగేశ్వరరావు రూ.1,01,116 విరాళాలను సమర్పించారు.ఈ సందర్భంగా దాతలను దేవస్థానం తరపున శేష వస్త్రం, లడ్డూ ప్రసాదాలు,జ్ఞాపికతో సత్కరించారు.

## ఆత్మకూరులో ఇస్తేమా జరగడం శుభపరిణామం

(మొదటి పేజి తరువాయి)



ఇజ్‌తెమా జరిగే స్థలాన్ని ,పనులను పరిశీలిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పిలు

ఈ సందర్భంగా మంత్రిఫారూక్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఏర్పడిన తర్వాత అల్లా దయవల్ల మొదటి సారిగా రాష్ట్రంలో ఇజ్‌తేమా జరగడం సంతోషంగా ఉందన్నారు. ఇది వరకే కర్నూలులో ఇజ్‌తేమాను నిర్వహించడం జరిగిందని ముస్లీం సోదరులంతా సహకరించి ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేశారన్నారు. అల్లాదయతో ఆత్మకూరు పట్టణంలో జరిగే ఇజ్‌తేమాను కూడా ముస్లీం సోదరులు ఐక్యమత్యం , సమన్వయంతో జయప్రదం చేయాలని అన్నారు. ప్రభుత్వం నుంచి అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు ఎమ్మెల్యేతో కలిసి ప్రభుత్వంతో చర్చిస్తామని అన్నారు. అనంతరం శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం కేంద్రం ఆత్మకూరులో ఇజ్‌తెమా జరగడం శుభసూచకమని అన్నారు. నియోజకవర్గంపై అల్లా దయ ఉండడం వల్లే ఇజ్‌తెమా ఇక్కడ జరుగుతుందని, తన నేతృత్వంలో దైవ కార్యక్రమాలు జరగడం సంతోషంగా ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గంలో దైవ కార్యక్రమాలు జరిగేందుకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని వసతులను కల్పించేందుకు శక్తివంచనలేకుండా కృషి చేస్తానని, ప్రభుత్వం తరుపున ఇజ్‌తెమాకు మంత్రి ఆధ్వర్యంలో కోటిన్నర



ముస్లీంల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

రూపాయాలను మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఇజ్‌తేమాలో వచ్చే మెసేజ్ అన్నిమతాల ప్రజలు కలిసి మెలిసి ఉండేలా ఉండాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ముస్లీం సోదరులు పార్టీలకు అతీతంగా అందరు కలిసి ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇజ్‌తెమా లాంటి దైవ కార్యం నా నియోజకవర్గం కేంద్రం ఆత్మకూరులో జరగడం అభినందనీయమని ఇలాంటి కార్యక్రమాలకు అన్నివేళల అందుబాటులో ఉండి సహరిస్తానని అన్నారు. అలాగే జిల్లా కలెక్టర్, ఎస్పి రాణా అదిరాజ్‌సింగ్‌లు మాట్లాడుతూ కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఇజ్‌తెమాను జరపాలని ముస్లీం సోదరులకు సూచించారు. అన్ని శాఖల అధికారుల నుంచి పూర్తి సహకారం అందుతుందని , అధికారులు ఇజ్‌తమా జరగే మూడు రోజుల పాటు అందుబాటులో ఉంటారని అన్నారు. ప్రతి ఒక్కరు రెవెన్యూ, విద్యుత్, పోలీసు, ఇతర శాఖల అధికారుల కు పూర్తి సహకారం అందించి ఇజ్‌తెమా కార్యక్రమం జయప్రదం అయ్యేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, ముస్లీం మత పెద్దలు, ఆత్మకూరు పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలు, ముస్లీం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అహోబిలంలో ఘనంగా స్వాతి వేడుకలు

(మొదటి పేజి తరువాయి)

దర్శించుకున్నారు. కాలినడకన స్వామి దర్శించుకునే భక్తుల కోసం పావన వరాహ అహోబిల యోగానంద తదితర క్షేత్రాలలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దిగువ అహోబిల ఆలయ ప్రాంగణంలో ఉత్సవ మూర్తులైన శ్రీ ప్రహల్లాద వరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలచార్యులు, అర్చక బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అందరం స్వామి వాళ్ళ ఎదుట సుదర్శన హెూమం వేదమంత్రాలు మధ్య నిర్వహించారు. హెూమంలో పాల్గొన్న భక్తులందరికీ కాటుకను, హెూమరక్షలను అందజేశారు. ఈ స్వాతి వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# టిబి బోర్డు కార్యాలయం ముందు వర్కర్ల ధర్నా

★ సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగ సంఘాల నాయకులు డిమాండ్

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** తుంగభద్ర బోర్డు పరధిలో పని చేస్తున్న మ్యాన్‌మజ్దూర్(లష్కర్లు),వర్క్‌ఇన్స్‌ఫెక్టర్లు,రిటైర్డు ఉద్యోగులు,సిబ్బంది కలిసి టిబి బోర్డు కార్యలయం ముందు శుక్రవారం భైఠాయించి ధర్నా కార్యక్రమం చేశారు.నెలల గడుస్తున్న వారికి జీతాలు సక్రమంగా ఇవ్వడం లేదని,టిఏ బిల్లులు సంవత్సరాలు గడుస్తున్న ఇవ్వడంలేదని,రిటైర్డు ఉద్యోగులకు ఫించన్లు ఇవ్వడంలేదని ప్రధాన సమస్యలను పరష్కారం చేయాలని ఏన్నో సార్లు బోర్డు అధికారులకు మొరబెట్టుకున్నా పట్టించుకోకపోవడంతో ఆందోళనకు దిగినట్లు ఉద్యోగుల యూనియన్ సెక్రటరీ టికే.గోపాల్‌కృష్ణ,అధ్యక్షులు శ్రీనివాసులు తెలిపారు.వెంటనే సమస్యలను పరిష్కరించాలని వారు బోడ్డు సెక్రటరీని డిమాండ్ చేశారు.వర్కర్లు,కర్ణాటక పరిధిలోని కాకుండా ఆంధ్రా,తెలంగాణా రాష్ట్రాల్లో పని చేస్తున్నారని ఆయా ప్రభుత్వాలు కూడా గ్రహించి సమస్యను వెంటనే పరిష్కరించాలని



బోర్డు కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న దృశ్యం

లేని ఎడల ఆందోళన కార్యక్రమాన్ని మరింత ఉధృతంగా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ యూనియన్ నాయకులు, వర్కర్లు పాల్గొన్నారు.

# అగ్రి ల్యాబ్‌ను పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి



అగ్రి ల్యాబ్‌ను పరిశీలిస్తున్న మురళీకృష్ణ

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలోని ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్‌ను జిల్లా వ్యవసాయాధికారి మురళీకృష్ణ శుక్రవారం పరిశీలించారు. వచ్చే సంవత్సరం నుంచి ఇక్కడ ఎరువులు, విత్తనాల పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కోవెలకుంట్ల మండలంలోని నారా రాజశేఖర్‌రెడ్డి పొలంలో వరి పంట కోత ప్రయోగాలలో ఆయన పాల్గొన్నారు. సరాసరి దిగుబడి 32 బస్తాలు రావడం జరిగిందని అన్నారు. అనంతరం వ్యవసాయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. తక్కువ ప్రీమియంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించే పంటల భీమా పంథకంలో రైతులందరూ చేరి అకాల వర్షాలు, ప్రకృతి వైపరిత్యాలు సంభవించి పంటలు కోల్పోయినప్పుడు ఆర్థికంగా ఉపయోగపడుతుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా రైతులందరూ రబీ పంటను నమోదు చేసుకునేలా సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోవెలకుంట్ల వ్యవసాయ సహాయ సంచాలకులు సుధాకర్, ఏవో నిరంజన్, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



నిందితులను చూపుతున్న సి.ఐ రమేష్ బాబు

# వ్యక్తి అనుమానాస్పద మృతి

కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః కొలిమిగుండ్ల మండలం పెట్నికోట గ్రామంలో పామిడి రమేష్ అనే వ్యక్తి అనుమానాస్పద మృతి కేసులో గూటం రామాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొలిమిగుండ్ల సి.ఐ రమేష్ బాబు తన సిబ్బందితోపాటు దర్యాప్తులో భాగముగా ముద్దాయిలను పెట్నికోట గ్రామానికిచెందిన పామిడి రమాదేవి, పుట్లూరు గ్రామానికి చెందిన వల్లెపు వేణుగోపాల్ మరియు పెద్ద పప్పూరు గ్రామానికి చెందిన వడ్డె నారాయణ స్వామిలను అదుపులోకి తీసుకొని విచారించగా మొదటి ముద్దాయి పామిడి రమాదేవి , రెండవ ముద్దాయి వల్లెపు వేణుగోపాల్‌తో అక్రమ సంభంధం విషయంలో తాను 26.11.2024 అర్ధరాత్రి తన భర్త అయిన పామిడి రమేష్‌ను నిద్రపోతున్న సమయంలో ముఖముపై దిండుపెట్టి చంపినట్లు నేరము ఒప్పుకొన్నందున వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి మోటారుసైకిల్ స్వాధీనము చేసుకొని వారిని రిమాండ్‌కు పంపడం జరిగిందని సి.ఐ రమేష్ బాబు తెలిపారు.

### పురుగుల మందు తాగి

# మహిళ ఆత్మహత్య

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** పురుగుల మందు త్రాగి మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన నందివర్గం పోలీసు స్టేషన్ పరిధిలోని పలుకూరు గ్రామంలో చోటుచేసుకుంది. పలుకూరు గ్రామానికి చెందిన ఖాసీంబి అనే మహిళకు 22 సంవత్సరాలుగా సంతానం లేకపోవడంతో ఇక పిల్లలు పుట్టరని మనస్థాపం చెంది ఇంటిలో ఉన్న పురుగల మందు త్రాగి అపస్మారక స్థితికి వెళ్లగా స్థానికులు ఆమెను బనగానపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తాను కోలుకోలేక శుక్రవారంనాడు మృతి చెందారని వారి తండ్రి కామిని బాలుడు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నందివర్గం ఎస్.ఐ తెలిపారు.



మృతి చెందిన ఖాసీంబి

# యోగా సాధనతో ఆరోగ్యపరమైన జీవితం

### – పోలీస్ పెరెడ్ డ్రిల్‌లో యోగా సాధన

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** యోగా సాధన వల్ల ఆరోగ్యకరమైన జీవితం లభిస్తుందని ఏఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా ఆదేశాల మేరకు ఏఆర్ ఏఎస్పీ చంద్రబాబు ఆధ్వర్యంలో పోలీస్ పెరేడ్ డ్రిల్ కార్యక్రమంలో భాగంగా యోగా శిక్షకురాలు ఆషా సహకారంతో ఏఆర్ సిబ్బందికి యోగాసాధన ఇచ్చారు. ఈసందర్భంగా ఏఎస్పీ చంద్రబాబు మాట్లాడుతూ వేల సంవత్సరాల క్రితం పతంజలి మహర్షి ముందుచూపుతో సమాజాన్ని ఆరోగ్యవంతంగా ఉండాలన్న ఉద్దేశంతో యోగా అనే చక్కటి ప్రక్రియను ఇచ్చారన్నారు. ఒడిదుడుకులతో పనిఒత్తిడితో ఎన్నో రకాల అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశాలు ఉండడంతో ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవితంలో యోగాను భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. యోగాతో



పోలీస్ సిబ్బందికి యోగా శిక్షణ ఇస్తున్న దృశ్యం

మానసిక ప్రశాంతతో పాటు శారీరక దృఢత్వం ఏర్పడుతుందన్నారు. ధ్యానం, యోగా వల్ల ప్రశాంతత చేకూరుతుందని ప్రతి ఒక్కరు యోగాను అభ్యసించాలన్నారు. ఆసనాలతో పాటు ప్రాణాయామం చేయాలన్నారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు ఇస్మాయిల్, అస్రార్‌బాషా, ఆర్ఐలు మంజునాథ్, శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రైమ్ స్పాట్

# కార్యకర్త మృతికి టీడీపీ నేతలు నివాళులు

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఆస్పరి మేజర్ పంచాయతీ వార్డు మెంబరు వీరేష్ తండ్రి బోయ వెంకప్ప (71) శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకొన్న టీడీపీ ఆలూరు నియోజకవర్గం మాజీ ఇంచార్జీ, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివ ప్రసాద్ బోయ వెంకప్ప మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆయన లేనిలోటు టీడీపీకి తీరనిలోటన్నారు. వెంకప్ప కుటుంబానికి ఎళ్లవేళలా టీడీపీ పార్టీ అండగా ఉంటుందన్నారు. టీడీపీ మాజీ ఇంచార్జీ వెంట మాజీ ఎంపిపి కృష్ణ యాదవ్, వెంకటేష్, ఆలూరు మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ సంజన్న, జీవన్ కుమార్, సుదర్శన్, శీను, అటేకల్ రాజశేఖర్, యాగంటి రాఘవేంద్రలు ఉన్నారు.



మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న వైకుంఠం శివప్రసాద్

# 190 లీటర్ల నాటుసారా... 700 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం



సారాను, ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి ఎస్.రవికుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం ప్యాపిలి మండలంలోని అలెబాద్‌తాండ గ్రామంలో డోన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అలెబాద్‌తాండ, ఎర్రగుంట్ల, దేవరబండ గ్రామాలలో నిర్వహించిన దాడులలో ఇద్దరు సారా విక్రేతలను అరెస్ట్ చేసి వారి ఇరువురి వద్ద నుండి 190 లీటర్ల నాటుసారాతోపాటు రెండు ద్విచక్రవాహనాలను సీజ్ చేసి, అనంతరం 700 లీటర్ల సారాకు వినియోగించే బెల్లం ఊటను ధ్వంసం చేసి, అలెబాద్‌తాండ గ్రామానికి చెందిన సారా విక్రేతలు ముదావత్ బాలునాయక్(60లీటర్ల నాటుసారా), ముదావత్ టిక్కెనాయక్(130 లీటర్ల నాటుసారా)లను అరెస్ట్ చేసినట్లు డోన్ ఎక్సైజ్ సిఐ బి.వరలక్ష్మి, ఎస్సైలు పి.దౌలత్‌ఖాన్‌లు తెలిపారు. ఈ దాడులలో హెడ్‌కానిస్టేబుళ్ళు లక్ష్మినారాయణ, సుధాకర్‌రెడ్డి, కానిస్టేబుల్ రంగస్వామి, ఉమాకాంతారెడ్డి, బషీర్‌లతోపాటు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తా... ఒకరు మృతి, ఇద్దరికి తీవ్రగాయాలు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** వెల్దుర్తి సమీపంలోని నక్కలమిట్ట వద్ద శుక్రవారం తెల్లవారుజామున నాపరాళ్ళ బండల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ టైర్ పగిలి బోల్తాపడటంతో మల్లికార్జున(25)పై నాపరాళ్ళ బండలు పడటంతో అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఓర్వకల్ నుండి వెల్దుర్తికి నాపరాళ్ళ బండల లోడుతో వస్తుండగా నక్కలమిట్ట వద్దకు రాగానే ట్రాక్టర్ టైర్ పగిలిందని, దీంతో బండలు మల్లికార్జునపై పడడంతో అక్కడే మృతి చెందాడని, ట్రాక్టర్ డ్రైవర్ రామాంజినేయులు, కూలి రాధాకృష్ణలకు గాయాలైయ్యాయన్నారు. సమాచారం తెలుసుకున్న 108 సిబ్బంది పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని వెల్దుర్తి సిహెచ్‌సి తరలించి, క్షతగాత్రులకు చికిత్స అందించారు. అనంతరం వెల్దుర్తి ఎస్సై అశోక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



బండలు మీద పడడంతో మృతి చెందిన మల్లికార్జున(25), (ఇన్‌సెట్‌లో) బోల్తా పడిన ట్రాక్టర్

### చెల్లిని చూసేందుకు వెళితే...

# మృత్యువు కాటేసింది



**దేవనకొండ, మేజర్‌న్యూస్ :** కర్నూలు నారాయణ కళాశాలలో చదువుతున్న తన చెల్లిని కోసం వెళుతున్న అన్న అబ్దుల్లా (19)ను కర్నూలు సమీపంలోని నన్నూరు రహదారిలో టిప్పర్ రూపంలో మృత్యువు కాటేసిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది.వివరాల మేరకు దేవనకొండ టర్నింగ్ నందు ముజుమ్మిల్ హోటల్ యజమాని హనీఫ్ ఒక్కగానొక్క కుమారుడు ముల్లా అబ్దుల్లా శుక్రవారం ఉదయం తన చెల్లెలు కొరకు తన ద్విచక్ర వాహనంపై కర్నూలు వెళ్లాడు.అయితే మరి కొద్ది సమయంలో తన చెల్లెలు దగ్గరికి చేరుకుంటున్న సమయంలో వెనుక నుంచి వేగంగా వెళుతున్న టిప్పర్ ఢీ కొట్టడంలో తీవ్ర రక్త స్రావంతో కొట్టుమిట్టాడుతూ అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది.విషయం తెలుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన కర్నూలు చేరుకుని మృతి చెందిన కుమారుడిని చూస్తూ గుండెలు పగిలేలా విలపించారు.

## సభ్యత్వ నమోదును కొనసాగిస్తున్న
# తెదేపా నాయకులు


సభ్యత్వ నమోదు దృశ్యం

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** వెలుగోడు పట్టణంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి తెదేపా నాయకులు సీపీ నగర్ నందు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు తెదేపా నాయకులు నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు ఖలీలుల్లాఖాన్, యూనిట్ ఇన్‌చార్జి డాక్టర్ జాకీర్ హుస్సేన్, తెదేపా సోషయల్ మీడియా నాయకులు హుస్సేన్‌సాహెబ్, ఐటీడీపీ సభ్యులు ముజీద్‌లు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలో 2,100 సభ్యత్వాలు నమోదైనట్లు వారు తెలిపారు.

## శ్రీమద్దులేటి లక్ష్మీ నృసింహ స్వామి
# స్వాతి నక్షత్ర పూజలు


ప్రత్యేక అలంకరణ లో శ్రీలక్ష్మీ నృసింహస్వామి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని తెలుగుపేటలో వెలసిన శ్రీమద్దులేటి లక్ష్మీ నృసింహ స్వామి ఆలయంలో స్వామివారి జన్మ స్వాతి నక్షత్ర పూజలు పురస్కరించుకుని అర్చకులు స్వామివారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు వస్త్రాలు, పూలమాలలతో అలంకరించి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి ఇచ్చారు.

## కార్తీక వనభోజనాన్ని
# జయప్రదం చేయండి



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నేడు నిర్వహిస్తున్న కార్తీక వనభోజన మహోత్సవంలో టిడిపి కుటుంబ సభ్యులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి,టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షుడు టిటిడి కమిటీ సభ్యుడు మల్లెల రాజశేఖర్,అన్నారు. మండల పరిధిలోని కాల్వబుగ్గలో నిర్వహించే కార్తీక వనభోజన ఏర్పాట్లను నంద్యాల జిల్లా అధ్యక్షుడు టిటిడి బోర్డు మెంబర్ మల్లెలరాజశేఖర్ శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా మంత్రులు ఎమ్మెల్యేలు నాయకులు అందరూ పాల్గొంటారని ఉదయం 10 గంటలకు ప్రతి టీడీపీ సభ్యులు కుటుంబ సమేతంగా కాల్వబుగ్గ చేరుకోవాలని తెలిపారు. ఏర్పాట్ల పరిశీలనలో రూరల్ సీఐ చంద్రబాబు నాయుడు, ఎస్సై సునీల్ కుమార్, ఆలయ ఈఓ మద్దిలేటి, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రాయలసీమ జోనల్‌స్థాయి వక్తృత్వంలో
# గురురాజ విద్యార్థి ప్రతిభ


విద్యార్థిని అభినందిస్తున్న షేక్షావలిరెడ్డి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** విద్యాశాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయలసీమ స్థాయిలో కడప నగరంలో వక్తృత్వం పోటీలను నిర్వహించారు. ఈపోటీలలో నంద్యాల పట్టణం ఎన్‌జిఓ కాలనీలో శ్రీగురురాజ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థి తారకేశ్వర్ ప్రథమ స్థానం సాధించినట్లుగా పాఠశాల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పాటల పోటీలలో మహమ్మద్ రఫీ తృతీయ బహుమతిని సాధించారు. విద్యార్థులను అని అంశాలలో మమేకం చేస్తూ తీర్చిదిద్దుతున్నామన్నారు.

# ఎంసిహెచ్ ఆసుపత్రిలో మెరుగైన సేవలందిస్తాం : ఎమ్మెల్యే


డాక్టర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఎంసిహెచ్ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి పేర్కొన్నారు. శుక్రవారం ఆదోని ఎంసిహెచ్ ఆసుపత్రిలో నూతన ఎంసిహెచ్ డెవలప్మెంట్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆసుపత్రిలో ఇకనుండి అన్ని సక్రమంగా జరుగుతాయన్నారు. ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తామని, ఆసుపత్రికి వచ్చే రోగులు ఏలాంటి అపోహాలకు వెళ్లకుండా ఆసుపత్రికి వచ్చి వైద్యం చేయించుకోవాలన్నారు. ఆసుపత్రుల్లో అన్ని రకాలుగా మౌళిక వసతులు కల్పిస్తామన్నారు. ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో నర్సులను ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి, జిల్లా కలెక్టర్, డిఎంఅండ్‌హెచ్‌ఓలతో మాట్లాడి నర్సులను రిక్రూట్మెంట్ తొందర్లోనే చేయాలని కోరారు. ఎంసిహెచ్ ఆసుపత్రి బయట ప్రహారీ గోడ వద్ద ఉన్న కుక్కల బెడద సమస్యలను వెంటనే అధికారులతో కలిసి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్లు, డెవలప్మెంట్ కమిటీ మెంబర్స్, అధికారులు పాల్గొన్నారు.

# రూ.10లక్షల ఎన్.ఆర్.జి.ఎస్ నిధులతో సీసీ రోడ్లు నిర్మాణం

### – టీడీపీ నాయకుడు బి. వెంకట్రామిరెడ్డి

**దొర్నిపాడుమేజర్,న్యూస్:** రూ.10లక్షల ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులతో క్రిష్టిపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లు నిర్మాణం చేపడుతున్నట్లు గ్రామ టీడీపీ నాయకుడు బి. వెంకట్రామిరెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని గ్రామాల అభివృద్ధిలో భాగంగా ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధుల ద్వార సీసీ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 10లక్షల రూపాయలు మొత్తం రూ. 20 లక్షల రూపాయలు విడుదల చేయడం జరిగిందని అందులో భాగంగానే సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు టీడీపీ సీనియర్ నాయకుడు భార్గవ్‌రామ్ నాయుడు, భూమా జగత్ విఖ్యాత్ రెడ్డిలకు సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెల్పుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బి. వెంకట్రామిరెడ్డి, బి. వెంకటేశ్వర రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉజ్మా పాల్గొన్నారు.

# ఘనంగా మర్రి గోవిందరాజులు జన్మదిన వేడుకలు


పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు

**డోన్, మేజర్‌న్యూస్:** పట్టణానికి చెందిన ఏపిఐఐసి మాజీ డైరెక్టర్ మర్రి గోవిందరాజులు జన్మదిన వేడుకలు శుక్రవారం అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అభిమానులు, నాయకులు రైల్వే కార్మికులు పెద్దఎత్తున తరలివచ్చి బాణసంచా పేల్చుతూ పూలమాలలు వేసి మర్రి గోవిందరాజులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభిమానులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి అభిమానులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో హర్షద్, వినయ్, రైల్వే కార్మికులు, అభిమానులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన

### – ఎవ్వరిని నమ్మి మోసపోకండి
### – సిఐ మంజునాథ్, యస్ఐ చంద్రమోహన్


కస్తూరిభా పాఠశాలలో అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**కోసిగి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో సైబర్ నేరాలపై జిల్లా అధికారుల ఆదేశాల మేరకు సిఐ మంజునాథ్, యస్ఐ చంద్రమోహన్ శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంను తహశీల్దార్ కార్యాలయం, సబ్–రిజిస్ట్రార్ ఆఫీస్, ప్రభుత్వ ఆసుపత్రి, నారాయణ డిగ్రీ కళాశాల, కస్తూరిభా పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో సైబర్ నేరాలు ఎక్కువవుతున్నాయన్నారు. ఎవరైనా తెలియని వ్యక్తులను నమ్మి మోసపోవద్దని సూచించడం జరిగింది. అలాగే వ్యక్తిగత వివరాలు అపరిచిత వ్యక్తులతో పంచుకోవద్దని లోన్ యాప్‌లు, లింక్‌లుపై క్లిక్ చేయవద్దని సూచించారు. మిమ్మల్ని అరెస్టుచేస్తామని ఫేక్‌కాల్స్ వస్తుంటాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం అక్కడక్కడ కరపత్రాలు గోడలపై అంటిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏయస్ఐ నాగరాజు, హెడ్‌కానిస్టేబుళ్ళు మల్లికార్జునస్వామి, కానిస్టేబుళ్ళు శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేర నియంత్రణకు విస్తృత తనిఖీలు


నేరాలపై అవగాహన కల్పిస్తున్న గోస్పాడు ఎస్ఐ

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో నేరాలను నివారించేందుకు విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ముమ్మర తనిఖీలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అన్నారు. గురువారం రాత్రి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు తమ సిబ్బందితో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. రాత్రి తిరిగే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి వాహనదారులు ఎక్కడి నుంచి వస్తున్నారో వివరాలను ఆరా తీశారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, మత్తుమందుల వాడకం వల్ల జరిగే నష్టాలు, మహిళలపై జరిగే నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎలాంటి వారినైనా వదిలే ప్రసక్తి లేదని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు జిల్లా పోలీస్ శాఖ పెద్దపీట వేస్తున్నదని ప్రతి ఒక్కరు ఈవిషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అనునిత్యం పోలీస్ పెట్రోలింగ్ జరుగుతుందన్న విషయం గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.

## తెలుగుదేశం సభ్యత్వం నమోదుకు

# సిద్ధంగా ఉండండి

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని ఆలూరు టీడీపీ మహిళా నాయకురాలు వ్యాపార వేత్త వైకుంఠం జ్యోతి, శివప్రసాద్‌లు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆలూరు పట్టణంలోని ఇందిరా నగర్ లో మహిళలు, వృద్ధులు,యువకులచే టీడీపీ సభ్యత్వం నమోదు చేసుకోవాలని అన్నారు. టీడీపీ సభ్యత్వ నమోదు చేసుకున్నవారికి ప్రమాదవశాత్తు ఏమైనా ప్రమాదం జరిగితే 2 లక్షల నుండి 5లక్షల వరకు ప్రమాద భీమా వస్తుందని టీడీపీ కార్యకర్తలు, నాయకులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బెంగుళూరు కిషోర్, ఆనంద్, గోవిందు, నాగరాజులు పాల్గొన్నారు.




ఆలూరులో సభ్యత్వ నమోదు లో పాల్గొన్న వైకుంఠం జ్యోతి

# హఠకేశ్వరం వద్ద తప్పిన పెను ప్రమాదం



**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** శ్రీశైలానికి సమీపంలోని హఠకేశ్వరం వద్ద శుక్రవారం పెను ప్రమాదం తప్పింది. ఓకారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న కాలువలోకి ఒరిగింది.ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం లేకపోవడం తో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.

## కుక్కల దాడిలో

# ఇద్దరికీ గాయాలు



**సి.బెళగల్, మేజర్‌న్యూస్:** మండలంలో వీది కుక్కలు విజృంభిస్తున్నాయి. కంబదహాల్ లో సత్యారెడ్డి, ఉప్పరి వెంకన్నలు రోజుల వ్యవధిలోనే కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారు మండల కేంద్రము ప్రైమరీ హెల్త్ సెంటర్ లో చికిత్స తీసుకున్నారు. మండలంలో వీది కుక్కల బాధితులు సంఖ్య రోజు రోజుకుపెరిగిపోతుంది. మండల కేంద్రముతో పాటు గ్రామాలలో ఎక్కడ చూసినా గుంపులుగానే సంచరిస్తూ కనిపించిన వ్యక్తులను దాడిచేసి గాయపరుస్తున్నాయి. కుక్కల దాడి పై ప్రతేక కథనాలను ప్రచురించినప్పటికి అధికారుల స్పందన లేదు ఇకనైనా కుక్కల బారినుండి ప్రజలను కాపాడాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## గ్రామ పంచాయతీ డిజిటలైజేషన్

# వేగవంతం చేయండి

### జిల్లా గ్రామీణ పంచాయతీ అధికారి జమీవుల్లా



డిజిటల్ ప్రక్రియను పరిశీలిస్తున్న జిడిపిఒ జమీవుల్లా

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** గ్రామ పంచాయతీల డిజిటలైజేషన్ ప్రక్రియను స్వర్ణ పంచాయతీ యాప్ లో వేగవంతంగా నమోదు చేయాలని జిల్లా గ్రామీణ పంచాయతీ అధికారి జమీవుల్లా కోరారు. శుక్రవారం మండలంలోని పార్నపల్లె సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలో జరుగుతున్న స్వర్ణ పంచాయతీ డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పంచాయతీలకు వివిధ రూపాల్లో సమకూరే ఆదాయం, వసూలుచేసే ఇంటి, ఇతర పన్నులను, వాణిజ్య వ్యాపారాల వివరాలను స్వర్ణ పంచాయతీ వెబ్సైట్ నందు నమోదు చేయాలని తెలిపారు.గతంలో ఇంటి, ఆస్తి, ఇతరత్రా పన్నులను పంచాయతీల్లో పనిచేసే బిల్ కలెక్టర్లు లేదా అధికారులు నియమించిన సిబ్బంది ద్వారా వసూలు చేసి పంచాయతీల ద్వారా బిల్లు పత్రాలను ఇచ్చేవారన్నారు. డిజిటలైజేషన్ ప్రక్రియ వల్ల పంచాయతీల్లో వసూలుచేసిన సొమ్ము పక్కదారి పట్టకుండా గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. డిజిటలేషన్ ప్రక్రియను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని ఈఓఆర్డి రామకృష్ణ వేణికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకట రాముడు, డిజిటల్ అసిస్టెంట్ వనిత ఉన్నారు.

## మృతుని కుటుంబాన్ని ఆదుకున్న

# రామ్‌కో సిమెంట్ పరిశ్రమ

**కొలిమిగుండ్ల, మేజర్‌న్యూస్ :** ఈ నెల 3వ తేదీన తెల్లవారుజామున ప్రమాదవశాత్తు క్రషర్లో పడిన సురేష్ చౌదరిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించాడు. మృతుడి తల్లి సుబ్బలక్ష్మమ్మకు రూ. 25లక్షల చెక్కును శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి రెడ్డి నాగరాజు, అడ్మిన్ హెడ్ రామరాజు, సీనియర్ జి.ఎం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న దృశ్యం

# కలెక్టర్ చొరవతో ఓంకారం కోనేరు మరమ్మత్తులు

### అపరిశుభ్రమైన పరిసరాలను చూసి ముక్కున వేలేసుకున్న ఆర్డబ్ల్యూఎస్ అధికారులు

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** మండలంలో వెలిసిన ప్రముఖ ఓంకార క్షేత్రం పంచబుగ్గల కోనేరు మరమ్మతులకు చేయడానికి ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఓంకార క్షేత్రంలో పర్యటించి కోనేరుని పరిశీలించారు. గురువారం ఓంకారం క్షేత్రంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాకి స్థానిక పూజారులు భక్తులకు పుణ్యస్నానాలు ఆచరించడానికి అసౌకర్యంగా ఉందని కోనేరు మరమత్తులు చేయాలని విన్నవించారు. కలెక్టర్ ఆదేశాలతో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు శుక్రవారం ఓంకార క్షేత్రంలోని కోనేరును సందర్శించారు. ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డిఈఈ ఉమాకాంత్ లు పంచబుగ్గల కోనేరును పరిశీలించి పూడిక పనులను చేపట్టాలని, కోనేరు మరమ్మత్తులు చేయడానికి నివేదికల సిద్ధం చేయాలని ఏ లక్ష్మీనరసింహకు సూచించారు. కోనేరు బయటికి వెళ్లే మార్గాన్ని వారు పరిశీలించారు. ఓంకార క్షేత్ర ఆలయంలో పక్కనే ప్రజలు కాలకృత్యాలు తీర్చుకున్న సంఘటన చూసి అక్కడికి వచ్చిన ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ముక్కున వేలేసుకున్నారు. ఎంతో పవిత్రమైన పుణ్యక్షేత్రంలో ఇలాంటి సంఘటనలు కనిపించడంతో అక్కడికి వచ్చిన భక్తులు,ప్రజలు ఆలయ కార్యనిర్వహణ అధికారిపై అసహనం వ్యక్తం చేశారు.వీరి వెంట ఆలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున శర్మ ,ఏఈ పవన్ కుమార్ లు తదితరులు అన్నారు.



కోనేరు ని పరిశీలిస్తున్న ఆర్డబ్ల్యూఎస్ అధికారులు

# వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చడానికి కృషి చేస్తా

### వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ

### వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన బొజ్జమ్మ

**ఆలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర వాల్మీకి, బోయ కార్పొరేషన్ చైర్మన్ గా కప్పట్రాళ్ల బొజ్జమ్మ శుక్రవారం రాజధాని అమరావతిలో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రాజధాని అమరావతిలో ఏ ఎండి ఉమాదేవి వారికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.అనంతరం వారు మాట్లాడుతూ వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలోకి చేర్చడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లానని అన్నారు. కర్ణాటక, ఏపీ లోని కోస్తాంధ్ర లో ఎస్టీలుగా సీమలో బిసిలుగా చలామణి అవుతున్న వాల్మీకులు చాలా వెనుకబడ్డారని అన్నారు.కావున రాష్ట్రంలో వాల్మీకుల అభ్యున్నతికి కృషి చేస్తానని అన్నారు.టీడీపీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని అసెంబ్లీ తీర్మానం చేశారని తెలిపారు.అనంతరం టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు టి.డి జనార్దన్,ఐ.జి.అకే రవికృష్ణలను మర్యాద పూర్వకంగా కలిశారు.కార్యక్రమంలో మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు పాల్గొన్నారు.



వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఏ ఎండి

## ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలి



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** ఎయిడ్స్ వ్యాధి పై ప్రజలందరూ అవగాహన పెంచుకోవాలని హ్యాండ్స్ పియూసంస్థ ప్రసన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులతో స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధి నివారణ పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదు అంటించుకునే వ్యాధి అని ఈ వ్యాధికి మందు లేదు నివారణ ఒక్కటే మార్గమని వ్యాధి సోకిన వారిని దూరంగా ఉంచరాదు అన్నారు. హెచ్ఐవి ఎన్ని మార్గాలుగా వస్తుంది ఎలా రాదు వచ్చిన తర్వాత ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించి చెప్పారు. ఒకరికంటే ఎక్కువ మందితో సంభోగంలో పాల్గొనడం, రక్త మార్పిడి, తల్లి నుండి బిడ్డకు, కలుషిత చిరంజీవిల వల్ల వ్యాధి సంక్రమిస్తుందని ప్రస్తుతం ప్రభుత్వ వైద్యశాలలో ఉచిత మందులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామచంద్రారెడ్డి , ఉపాధ్యాయులు భాస్కర్, పీసీ మల్లేశ్వరి,శాంతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నివేదికలు వినిపించడమే తప్ప

# నిధుల వినియోగంపై చర్చ ఎక్కడా

**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచెర్ల నగర పంచాయతీ అభివృద్ధి పై ప్రతి నెల జరిగే వార్డు కౌన్సిలర్ల సమావేశం అధికారులు నివేదికలైన అజెండా అంశాలు చదివి వినిపించడం,కౌన్సిలర్లు కాలువలు,నీటి సమస్య, వీధి లైట్లు తప్ప గత సమావేశంలో జరిగిన అభివృద్ధి పై నిధుల వినియోగంపై చర్చ ఎక్కడ జరగకపోవడం గమనార్హం. శుక్రవారం బేతంచెర్ల పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ హరిప్రసాద్ , వైస్ చైర్మన్ పర్వీన్ అధ్యక్షతన వార్డు కౌన్సిలర్ల సమావేశం జరిగింది. సమావేశంలో అధికారులు అజెండా అంశాలు సభ్యులకు వినిపించారు. అంశాలలో ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం అమృత 2.0 పథకం ద్వారా ప్రతి ఇంటికి నీటి కొళాయి కనెక్షన్లు ఏర్పాటు చేయడానికి సుమారు రూ. 41.90 కోట్లు కేటాయించిందని గత రెండు సంవత్సరాల నుండి చెప్పడమే తప్ప పనులు మాత్రం ముందుకు సాగడం లేదని వార్డ్ కౌన్సిలర్లు అంజి, ఇబ్రహీం, షేక్ ముబీనా లు సమావేశం దృష్టికి తీసుకురాగా కమిషనర్ స్పందిస్తూ జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే తో చర్చించి త్వరలోనే పనులు ప్రారంభం చేస్తామని తెలిపారు. నగర పంచాయతీ స్థలాలు కబ్జాకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు కోరగా ప్రతి స్థలానికి రక్షణ గోడలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కౌన్సిలర్ మహేశ్వరి మాట్లాడుతూ జంగాలపేట కాలనీలో డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడం, దెబ్బ తినడంతో మురికి నీరు కాలనీలలోకి వస్తుందని అధికారులు పట్టించుకోవడంలేదని తెలుపగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో ఎమ్మెల్యే కోట్ల పాల్గొన్న సమావేశంలో కొత్త బస్టాండ్ సమీపంలో పట్టణానికి చెందిన వారు కబ్జా చేశారని తెలుపగ కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని చెప్పారని అధికారులు ఏవిధమైన చర్యలు తీసుకున్నారో చెప్పాలని కమిషనర్ కోరగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అయితే ఇప్పటికైనా కౌన్సిలర్లు నిధులపై వినియోగంపై ,గత సమావేశంలో జరిగిన అభివృద్ధి, పనుల నిర్మాణాలపై వాటి నాణ్యత పై చర్చించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ప్రజలు ఎన్నుకున్న కౌన్సిలర్లు కొందరు మాత్రమే సమావేశాలకు హాజరవుతున్నారే తప్ప 20 మంది ఎప్పుడు హాజరు కావడం లేదు.ఇప్పటికయినా ప్రతి ఒక్కరు హాజరై ప్రజల సమస్యలపై చర్చించాలని పలువురు కోరుతున్నారు .



సూర్య



# రబీలో సాగు చేసిన పంటలకు రక్షణ కవచంగా పంటల బీమా



**గడివేముల మేజర్ న్యూస్:** మండలంలోని గడిగరేవుల, చిందుకూరు, గ్రంధి వేముల, బిలకల గూడూరు, పెసర వాయి మరియు కరిమద్దల గ్రామాలలో వ్యవసాయ శాఖ అధికారి హేమ సుందర్‌రెడ్డి, మరియు ఫీచర్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ వారు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఫ్యూచర్ జనరాలి నంద్యాల ఏరియా మేనేజర్ అరుణ్ కుమార్ రైతు సోదరులకు గడివేముల మండలంలోని వివిధ గ్రామాలలో సాగు చేసినటువంటి పంటలైనవేరుసెనగ, జొన్నలు, మినుములు, ఉల్లి, వరి మరియు శనగ పప్పు పంటలకు ఒక పంట కాలానికి రైతు చెల్లించవలసిన ప్రీమియం పైన రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. మరియు ప్రకృతి వైపరీత్యాలు అయినటువంటి అధిక వర్షాలు ,తుఫాన్లు, అకాల వర్షం మరియు వర్షాభావం వల్ల పంటలు నష్టపోయిన నష్ట శాతాన్ని బట్టి పంటల బీమా వస్తుందని తెలిపారు. అదేవిధంగా మామిడి పంటకు అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారికి ఒక ఎకరానికి 2250 చెల్లించినట్లయితే పంట నష్టపోతే ఎకరాకు మొత్తం బీమా 45 వేల వరకు వర్తిస్తుంది. డిసెంబర్ 15 2024 రైతులు ప్రీమియం చెల్లించటానికి చివరి తేదీ. ప్రీమియంను సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ వద్ద మీసేవ సెంటర్ల వద్ద సిఎస్సి సెంటర్ల వద్ద రైతు సోదరులు ఆధార్ కార్డు ,పాస్ పుస్తకము, 1బి , బ్యాంక్ అకౌంట్ బుక్ మరియు వ్యవసాయ శాఖ వారిచే జారీ చేయబడ్డ పంటల ధ్రువీకరణ పత్రమును తీసుకొని వెళ్లి పంటలకు బీమా చెల్లించి రసీదును భద్రపరుచుకోవాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు, చట్టాలపై ప్రతి విద్యార్థికి అవగాహన అవసరం



పెద్దవేలటూరు విద్యార్థులతో మాట్లాడుతున్న డీఎస్పీ ఉపేంద్రబాబు

**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** ప్రస్తుతం జరుగుతున్న సైబర్నేరాలు, చట్టాల పట్ల ప్రతి విద్యార్థికి అవగాహన అవసరం అని ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్ర అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్దనేటూరు గ్రామంలోని ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు అవగాహన కార్యక్రమంను పోలీసులు నిర్వహించారు. గ్రామ పెద్దలు డీఎస్పీ, సీఐ లకు ఘనంగా పూలమాలలు, శాలవాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఉపేంద్రబాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అందుకు కష్టపడాల్సి వస్తుందన్నారు. మనం కన్నకలలను సాకారం చేసుకునేందుకు ఎదురయ్యే కష్టాను ఇష్టాంగా మర్చుకొని పోరాడాలన్నారు. ప్రతి విద్యార్థిని మహిళల కోసం ఉన్న చట్టాలను తెలుసుకోవాలని, మూడనవ కాలను నమ్ముకోరాదని తెలిపారు. చట్టాలను గురించి వివరించారు ఈ కార్యక్రమంలో సీఐ గంగాధర్, గ్రామ పెద్దలు వీరన్న గౌడ్, బసవరాజుస్వామి. శిల్పిశ్రీనానివాసులు, శేషప్పనాయుడు, రామాంజినేయులు, గోపాల్, రాముడు, సోమన్న, నారాయణ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో క్రీడాకారిణీల ఉత్తమమైన ప్రతిభ




క్రీడాకారిణీలను అభినందిస్తున్న కర్నూలు డిఈఓ సామ్యూల్‌పాల్

**డోన్, మేజర్‌న్యూస్:** ఈనెల 24, 25వ తేదిలలో అనంతపురం జిల్లాలో జరిగిన 68వ రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో బంగారు, సిల్వర్ పతకాలు సాధించి, 2024 డిసెంబర్ 11వ తేది నుండి 17వ తేది వరకు పంజాబ్ రాష్ట్రంలోని లూదియానలో జరగబోయే జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పాల్గొన్నబోతున్న క్రీడాకారిణీలు తన్విరెడ్డి, సాత్విరెడ్డిలను కర్నూలు విద్యాశాఖ అధికారి సామ్యూల్‌పాల్ శుక్రవారం ఆయన కార్యాలయంలో పతకాలతో సత్కరించారని కరాటే మాస్టర్ రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఎస్‌జిఎఫ్ఐ సెక్రటరీ గిడ్డయ్య, కర్నూలు జిల్లా కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, కరాటే మాస్టర్లు ఫయాజ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# మాపొలాలకు రస్తా చూపండి..?

- అధికారులకు రైతుల మొర..!

**సి.బెలగల్ ,మేజర్ న్యూస్:** సి.బెలగల్ మండల పరిధిలోని కంబదహాళ్ గ్రామ రైతులు పొలానికి రస్తా చూపాలని అధికారులను కోరుతు న్నారు. గ్రామంలో తర తరాలుగా తిరుగుతున్న వ్యవసాయ భూములకు సంబంధించిన రస్తా ను సదురు గ్రామానికి చెందిన వ్యక్తి చేరిపివేశాడంట్టు రైతులు తెలిపారు. సదురు గ్రామ రెవిన్యూ సర్వే నెంబర్ 214 నుండి 244/2కు చెందిన16ఎకరాల వ్యవసాయ భూములకు రాకపోకలకు పురాతన రస్తా వుండేదని కానీ సదురు గ్రామానికి చెందిన వ్యక్తి 236 సర్వేనంబర్లో ఒక్క చివరన రస్తా ఏర్పాటు చేస్తానని నమ్మబలికి రస్తాను జేసిబి సాయంతో చేరిపివేశాడని తీరా ఇప్పుడు రస్తా లేదని అడ్డుకుని రస్తాలో అడ్డంగా గోతి తీసి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగించాడని తెలిపారు. పంటలలో లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టాము ఇప్పుడు పొలానికి రాకపోకలు లేక సరియైన సమయంలో మందులు, స్ప్రేలు, పంటకు నీరు అందించేందుకు అవకాశం లేకుండా పోయిందన్నారు. అధికారులు మామీద దయ వుంచి మా పొలాలకు యధవిధిగా రస్తాను ఏర్పాటు చేసి మాకు న్యాయం చేయాలని సం సంబంధిత రైతులు వెంకటేష్, కృష్ణ, ఓంకార్, రవి, గిడ్డయ్య నాగభూషణంరెడ్డి, వెంకటేష్‌లు కోరారు.

# ఈ -పంట నమోదు తప్పనిసరి

జిల్లా వ్యవసాయ అధికారి వై. మురళీకృష్ణ

**దొర్నిపాడు ,మేజర్ న్యూస్ :** ఈ పంట నమోదు తప్పనిసరి అని జిల్లా వ్యవసాయ అధికారి వై.మురళీకృష్ణ తెలిపారు శుక్రవారం మండల కేంద్రంలో ని వెలుగు కార్యాలయం లో జిల్లా వ్యవసాయ అధికారి వై మురళీకృష్ణ. కోయిలకుంట్ల సహాయ వ్యవసాయ సంచాలకులు సుధాకర్.దొర్నిపాడు వ్యవసాయాధికారి ప్రమీల అధ్యక్షతన గ్రామ వ్యవసాయ సహాయకులు సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ గ్రామ వ్యవసాయ సహాయకులు తప్పనిసరిగా రైతులు రబీ సీజన్లో సాగు చేసిన పంటలను ఈ పంట నమోదు చేయాలనీ సూచించారు పంట నమోదు చేసిన రైతులతో పంటల భీమా చేయించాలని సూచించారు శనగ -84రూ /ఎకరాకు మినుము -48రూ /ఎకరాకు. జొన్న -60రూ /ఎకరాకు.వరి-126రూ /ఎకరాకు.వేరు శనగ -64రూ /ఎకరాకు. ఉల్లి -90రూ /ఎకరాకు భీమా చెల్లించాలని భీమా చెల్లించే రైతులు బ్యాంక్ లో క్రాఫ్ లోన్ తీసుకున్నవారు బ్యాంక్ నందు రెన్యూవల్ చేసుకోవాలని క్రాఫ్ లోన్ తీసుకొని రైతులు సిఎస్‌సి మీసేవ. సచివాలయం నందు చేసుకోవచ్చని అయన అన్నారు భీమా చెల్లించడానికి కావలసిన పత్రాలు పొలం పాస్ బుక్. బ్యాంక్ పాస్ బుక్. ఆధార్. క్రాఫ్ లోన్ సిర్టిఫికెట్ ను రైతు సేవకేంద్రం వద్ద తీసుకోవాలని రైతు సెల్ నెంబర్. కౌలు రైతులు సిసిఆర్‌సి కార్డు తీసుకొని వెళ్లి భీమా చెల్లించాలని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వై మురళీకృష్ణ. కోయిలకుంట్ల సహాయ వ్యవసాయ సంచాలకులు సుధాకర్. దొర్నిపాడు వ్యవసాయ అధికారి ప్రమీల వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# పోటీలలో ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని పద్మావతి నగర్ ఉన్న ఎల్‌కెఆర్ గ్లోబల్ స్కూల్ లో ఈనాడు ప్రతిభ పాటవ డ్రాయింగ్ మరియు కలరింగ్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో ఎనిమిదవ తరగతి మరియు తొమ్మిదవ తరగతి విద్యార్థులు “పర్యావరణ కాలుష్యం మరియు పర్యావరణాన్ని రక్షించడం పైన డ్రాయింగ్ మరియు కలరింగ్ పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికిబహుమతి ప్రదానం చేశారు. 8వ తరగతి చదువుతున్న అక్షయ మొదటి బహుమతి, తొమ్మిది తరగతి చదువు చున్న గాయత్రి రెండవ బహుమతి 9 వ తరగతి చదువుతున్న షాలిని మూడవ బహుమతి సాధించారు. ఈ సందర్బంగా బహుమతులు సాధించిన పాఠశాల ప్రిన్సిపల్ కోటినాగేశ్వ రరావు, వైస్ ప్రిన్సిపల్ నిర్మలా దేవి, కో మరియు ఏ ఓ రమణ అభినందించారు.

# జుర్రేరు వాగు ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిన మంత్రి బీసీ

**బనగానపల్లె,మేజర్ న్యూస్:** నా మీద అత్యంత నమ్మకంతో నన్ను గెలిపించిన బనగానపల్లె ప్రజల రుణం తీర్చుకునేందుకే నేడు జుర్రేరు వాగు ప్రక్షాళన పనులకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు.శుక్రవారం బనగానపల్లె పట్టణంలోని జుర్రేరు వాగు వద్దకు పాదయాత్రగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వెళ్లి జుర్రేరు వాగు శుద్ధికరణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత 5 ఏళ్ల కాలంలో జుర్రేరు వాగు పరిధిలో అనేక అక్రమణలకు పాల్పడ్డారని, వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, వాటిపై సమగ్ర విచారణ చేపడతామన్నారు. ఎవ్వరూ ఆక్రమణలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. దురాక్రమణలు, అక్రమ కట్టడాలను మాత్రం ఖచ్చితంగా తొలగిస్తామన్నారు. జుర్రేరు వాగును బాగుచేయాలనే మంచి ఉద్దేశ్యంతో శుద్ధికరణ కోసం మొదటి విడత కింద రూ. 19.70 లక్షలతో 7.5 కిలోమీటర్ల మేర పరిధిలో వాగును శుభ్రం చేయడానికి నేడు తొలి అడుగు వేయడం జరిగిందన్నారు. గతంలో టీడీపీ హాయాంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉండకూడదనే ఉద్దేశ్యంతో బనగానపల్లె నడిబొడ్డున ఉన్న జుర్రేరు వాగును నీరు -చెట్టు కార్యక్రమం కింద పరిశుభ్రంగా ఉంచడం జరిగిందన్నారు. గత 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం అశ్రద్ధ వలన ఈరోజు జుర్రేరు వాగు కలుషితంగా మారిపోవడం జరిగిందన్నారు. వాగులో ముళ్లచెట్లు, గుర్రపుడెక్క, చెత్త చెదారం పేరుకుపోవడంతో నీటి ప్రవాహం సవ్యంగా ముందుకు వెళ్లే పరిస్థితి లేదన్నారు. బనగానపల్లెలోని ప్రజలు, వ్యాపారస్థులు సైతం ఈ వాగులో చెత్తను తీసుకొచ్చి వేయడంతో ఇది మరింత కలుషితంగా మారిందన్నారు.గతంలో ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి..అమాయికులైన ప్రజలను మభ్యపెట్టి, జుర్రేరు వాగు పరిధిలో స్థలాలను ఆక్రమించుకోమని దురాక్రమణలను ప్రోత్సహించడం జరిగిందన్నారు. రేపు ఎప్పుడైనా ఆకస్మాత్తుగా వరదలు వస్తే, జుర్రేరు వాగులో నీటి మట్టం పెరిగితే, దానివల్ల బనగానపల్లె పట్టణంలో కూడా నీరు వచ్చే పరిస్థితి ఉంటుందన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తే తాము దానికి వ్యతిరేకం కాదని, కానీ తన స్వార్థ రాజకీయాల కోసమే నాడు స్థానిక వైసీపీ ఎమ్మెల్యే అమాయికులైన ప్రజలను ప్రోత్సహించడం జరిగిందన్నారు. నాడు ఎటువంటి అనుమతులు లేకుండా వాకింగ్ ట్రాక్ నిర్మించారు.. దీనిపై కాటసాని రామిరెడ్డితో చర్చకు మేము సిద్ధమని మంత్రి ఛాలెంజ్ విసరడం జరిగింది. మేము నేడు అన్ని అనుమతులు తీసుకుని ఈ పనులకు శ్రీకారం చుడుతున్నామన్నారు. కేవలం తన అనుచరులు కోసమే నాడు ఈ రోడ్డు వేయడం జరిగిందన్నారు. గత ఎన్నికల్లో బనగానపల్లె ప్రజలను సెంటిమెంట్ తో వాడుకునేందుకే ఈ హైడ్రామా చేయడం జరిగిందన్నారు. కానీ ఇవన్నీ తెలిసిన బనగానపల్లె ప్రజలు తనకే పట్టం కట్టారన్నారు. అందుకే బనగానపల్లె ప్రజల రుణం తీర్చుకునేందుకే నేడు జుర్రేరు వాగు ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె పట్టణంలోని ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావడం జరిగిందని తెలిపారు.



# జియోట్యాగింగ్‌పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



సచివాలయాల సిబ్బంది కి సూచనలు ఇస్తున్న ఎంపీడీఓ

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** హౌస్‌హోల్డ్ జియో ట్యాగ్,ఎన్‌పిసిఐ సర్వేలలో సచివాలయాల సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్ హెచ్చరించారు.శుక్రవారం మండలంలోని ముత్యాలపాడు 1,2, సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా వివిధ రికార్డులను పరిశీలించి తగు సూచనలు,సలహాలు అందజేసారు.హౌస్‌హోల్డ్ జియో ట్యాగ్,ఎన్‌పిసిఐ సర్వేలలో పురోగతి సాధించాలన్నారు.ఈ నెల 30న ఫించన్ పంపిణీ ఉదయం 6 గంటలకే ప్రారంభించి 100 శాతం అదే రోజు పూర్తి చేసేలా కృషి చేయాలని సచివాలయాల సిబ్బందికి ఎంపీడీఓ ఆదేశించారు. కార్యక్రమంలో సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు వైద్య పరీక్షలు



**గడివేముల మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాల నందు శుక్రవారం నాడు ప్రిన్సిపల్ శైలజ ఆధ్వర్యంలో 6 నుండి పదవ తరగతి వరకు చదివే విద్యార్థిని, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ శైలజ తెలిపారు. జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర బాలల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థుల ఆరోగ్య ప్రగతిని అంచనా వేయుటకు విద్యార్థిని, విద్యార్థుల యొక్క ఎత్తు, బరువు, రక్త పరీక్ష, కంటి పరీక్ష, బ్లడ్ గ్రూప్ తదితర మొదలగు గ్రూపులను విద్యార్థిని, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని ప్రిన్సిపల్ శైలజ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నెలకు రూ.1500లు ఖాతాల్లో వేస్తారని ప్రచారం

**పోస్టాఫీస్‌లకు క్యూలు కడుతున్న మహిళలు**

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని పోస్ట్ ఆఫీస్‌లకు మహిళలకు మహిళలు క్యూలు కడుతున్నారు. వివరాల్లోకి వెళితే ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500 రూపాయలు అందాలంటే పోస్ట్ ఆఫీస్ లో ఖాతాలు తెరవాలని కొందరు ప్రచారం నిర్వహిస్తున్నారు. బ్యాంకు అకౌంట్‌లో ఉన్నవారు ఆధార్, ఎన్పీసీఐకు లింకు చేసుకోవాలని భారీగా ప్రచారం జరుగుతుంది. దీంతో పెద్ద సంఖ్యలో మహిళలు పోస్ట్ ఆఫీస్‌లో ఖాతాలు తెరిచేందుకు తిరుగుతున్నారు. ప్రభుత్వం ఇప్పటివరకు ఆడబిడ్డ నిధి పథకంపై ఎలాంటి ప్రకటనలు చేయలేదు. పుకార్లు రావడంతో నియోజకవర్గంలోని అన్ని పోస్ట్ ఆఫీస్ లోనూ మహిళలు ఖాతాలు తెరిచేందుకు క్యూలు కడుతున్నారు.జరుగుతున్న ప్రచారం పై నిజా నిజాలు చెప్పాలని పలువురు అంటున్నారు. ఈ విషయమై స్థానిక పోస్టుమాస్టర్ను వివరణ కోరగా మహిళలు ఖాతాలు తెరిచేందుకు పోస్ట్ ఆఫీస్ కు వస్తున్న విషయం విధితమేనని నెలకు ప్రభుత్వం డబ్బులు జమ చేస్తారన్న విషయంపై తమకు ఎలాంటి ఆదేశాలు రాలేదన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని అన్ని పాఠశాలలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు డిసెంబరు 15న టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని స్వామి వివేకానంద విశ్వ మానవ సేవా సమితి ఆధ్వర్యంలో 2025 జనవరి 12 వివేకానంద జయంతి సందర్భంగా ఈ టాలెంట్ టెస్ట్ ను నిర్వహించనున్నారు. గెలుపొందిన వారికి 1వ బహుమతి 3000, 2వ బహుమతి 2000, 3వ బహుమతి 1000 రూపాయల నగదు బహుమతి అందించటం జరుగుతుందనీ,ఈ విషయాన్ని అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రహించి ఆయా పాఠశాలల తరపున పిల్లలను టాలెంట్ టెస్ట్ లో పాల్గొనేలా ప్రోత్సహించాలన్నారు. ఆవుల పుల్లారెడ్డి సేవా సమితిలో ఉదయం 9 గంటలకు ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# బిసి బాలికల హాస్టల్ నీటికొరతను పరిష్కరించిన ఎమ్మెల్యే కేఈ



ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బోరును రిపేరి చేయించిన టిడిపి నాయకులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** పట్టణంలోని బీసి బాలికల వసతి గృహంలో ఉన్నటువంటి బోరు చెడిపోవడంతో విద్యార్థినీలు నీటికోసం తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఆ విషయాన్ని నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ.శ్యాంబాబు దృష్టికి తీసుకుపోవడంతో ఆయన ఆదేశాల మేరకు శుక్రవారం బీసి బాలికల వసతి గృహం నందు బోరును మరమ్మతులు చేసి విద్యార్థినీలకు నీటికష్టాల నుండి సమస్యను పరిష్కరించడం జరిగిందని మండల టిడిపి అధ్యక్షులు టి.బలరాంగౌడ్, టిడిపి యువనాయకులు బొమ్మన రమకాంత్‌రెడ్డిలు తెలిపారు.

# పోలీసుస్టేషన్‌ను ఆకస్మీకంగా తనిఖీ చేసిన డీఎస్పీ

**సి.బెలగల్ ,మేజర్ న్యూస్:** సి.బెలగల్ మండల పోలీసు స్టేషన్ ను శుక్రవారం జిల్లా డీఎస్పీ.బాబుప్రసాద్ తనిఖీ చేశారు. కొడుమూరు సిఐ.తబ్రేజ్ మండల ఎస్.ఐ.తిమ్మారెడ్డి తన సిబ్బందితో డీఎస్పీ కు గౌరవ వందన చెల్లించిన అనంతరం పోలీసు స్టేషన్ గదులను, కాంపౌండ్ పరిసరాలను మొదటగా పరిశీలించిన డీఎస్పీ అనంతరం పలు రికార్డ్స్ పరిశీలించారు. మండలంలో శాంతి భద్రతలు, ప్రజల జీవన విధానం, లిక్కర్ మాఫియా, ఇసుక మాఫియా, వాహన దారుల రికార్డుల వంటి వాటిపై అరా తీశారు. లిక్కర్ బెల్టు షాపులకు అనుమతి లేదన్నా రు. గ్రామాల్లో అక్రమంగా బెల్టు షాపులు కలిగిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవా లని సూచినారు. ప్రజల శాంతి భద్రతలకు విగతాం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ. తమ్మారెడ్డి డీఎస్పీకు తెలిపారు.



రికార్డులను తనిఖీ చేస్తున్న డీఎస్పీ బాబుప్రసాద్

# మంత్రి బి.సిని కలిసిన ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు రీజనల్ మేనేజర్



మంత్రి బి.సికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు రీజనల్ మేనేజర్ పి.వి రమణ శుక్రవారంనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్లు భవనాలు మౌళిక వసతులు పెట్టుబడుల శాఖా మాత్యులు బి.సి జనార్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి బి.సి మాట్లాడుతూ ఆంధ్రప్రగతీ గ్రామీణ బ్యాంకు సిబ్బది ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని వారికి అందుబాటులో ఉండి ప్రభుత్వం తరపున వచ్చే పథకాలను సబ్సీడీలను యాగంటి దేవస్థానం ఫండ్స్ మరియు ప్రభుత్వ ఫండ్స్‌ను అందించడంలో ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె బ్రాంచ్ మేనేజర్ విష్ణుప్రసాద్, ఫీల్డ్ ఆఫీసర్ మద్దిలేటి పాల్గొన్నారు.

# గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** పక్కా గృహాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని హౌసింగ్ ఈఈ హరిగోపాల్ అన్నారు. శుక్రవారం చాగలమర్రిలోని కస్తూరి భా సమీపంలోని లే ఔట్లలో నిర్మించుకున్న పక్కా గృహాలను పరిశీలించారు. లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బేస్మెట్ వేసుకున్న వారు డిసెంబరు చివరికల్లా గృహాలు పూర్తి చేసుకోవాలని సూచించారు.రూఫ్ లెవల్,స్లాబ్ లెవల్ కు వచ్చిన గృహాలను డిసెంబర్ చివరికల్లా పూర్తి చేయాలన్నారు.గృహ నిర్మాణాలు మార్చి చివరికల్లా పూర్తి చేయాలని లేకుంటే రద్దవుతాయని,నిధులు కూడా వెనక్కు వెళ్ళి పోతాయన్నారు.కార్యక్రమంలో హౌసింగ్ డిఈ విజయ్‌బాబు,వర్క్ ఇన్స్పెక్టర్ ఓబులేసు పాల్గొన్నారు.

# గోనెగండ్లలో కుక్కల వీరంగం

- నవంబర్ నెలలో 150 మంది పై కుక్కల దాడి
- గోనెగండ్లలో మూడు రోజులలో 20 మంది పై కుక్కల దాడి
- ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారు 78 మంది
- ఇబ్బందుల్లో మహిళలు, పిల్లలు



బస్టాండ్ ప్రాంగణం నందు తిరుగుతున్న కుక్కలు

**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లోని వీదుల్లో కుక్కలు వీరంగం చేస్తున్నాయి. గత మూడు రోజులుగా గోనెగండ్లలో పెద్దలక్ష్మి, స్వాతి, మబ బీ, సబేల్, నిర్మల, సోమనాథ్, రామాంజినేయులు లతో పాటు మరో 20 మంది పై కుక్కలు దాడి చేసి గాయ పరిచాయి. ఇందులో కొందరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోగా మిగిలినవారు నాటు వైద్యం చేయించుకున్నారు. ఈ నవంబరు నెలలో మండలంలోని పలు గ్రామాలలో 150 మంది పై కుక్కలు దాడులు చేశాయి. అందులో 78 మంది ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. గత మూడు మాసాలుగా మండల వ్యాప్తంగా 500 మంది పై కుక్కలు దాడులు చేసి గాయ పరచినట్లు ఆసుపత్రి లెక్కలు చెపుతున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో చిక్సిత పొందినవారి లెక్కలు ఇవి, మరి ప్రవేట్‌గా చికిత్స చేయించుకున్న వారి మరో 1000 పైగానే ఉంటారు. అయితే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి యందు కుక్కల వ్యాక్సిన్ ఉన్ననట్లు వైద్యులు తెలుపుతున్నారు. గుంపులు గుంపులుగా తిరుగుతు వీధుల్లో తిరిగే జనంపై దాడులు చేస్తూ తీవ్ర గాయాలపాలు చేస్తున్నాయి. మండలంలోని గోనెగండ్ల, వేముగోడు. తిప్పనూరు, కున్నూరు, అలువాల, కులుమాల, హెచ్ కైరవాడి గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో కుక్కలు అధిక సంఖ్యలో సంచరిస్తున్నాయి. జనసంచారం సడియంగా ఉన్న సెంటర్ దగ్గర, మటన్,చికెన్ దుబాణాల దగ్గర కుక్కుల హంగామాఅంతా ఇంతా కాదు. అటువైపు వెళ్లాలంటే పిల్లలు వృద్దులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయా పంచాయతీ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# డాక్టర్ రవి కృష్ణకు ప్రతిష్టాత్మక జాతీయ ఐఎంఏ పురస్కారం

**డాక్టర్ జ్యోతి ప్రసాద్ గంగూలి స్మారక సామాజిక సేవా పురస్కారం**

**25 సంవత్సరాల సామాజిక సేవకు ఐఎంఏ జాతీయస్థాయి గుర్తింపు**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతి ఏటా జాతీయ మహాసభల సందర్భంగా ప్రధానం చేసే పురస్కారాలను ప్రకటించారు. జాతీయ స్థాయిలో ప్రతి ఏటా నిస్వార్ధ సామాజిక సేవలు చేసిన ఒకరికి ప్రకటించే ప్రతిష్టాత్మక డాక్టర్ జ్యోతి ప్రసాద్ గంగూలి స్మారక పురస్కారానికి ఈ సంవత్సరం నంద్యాలకు చెందిన ఐఎంఏ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ మాజీ అధ్యక్షులు డాక్టర్ గుర్రాల రవికృష్ణను ఎంపిక చేసినట్టుగా జాతీయ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ అశోకన్, డాక్టర్ అనిల్ నాయక్ ఢిల్లీలో ప్రకటించారు. గత పాతిక సంవత్సరాలుగా నిర్విరామంగా డాక్టర్ రవి కృష్ణ నంద్యాలలో చేస్తున్న వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లుగా పురస్కార ప్రకటనలో తెలియజేశారు.ఈ పురస్కారాన్ని డిసెంబర్ 27, 28వ తేదీలలో హైదరాబాదులో జరగనున్న 99వ ఐఎంఏ జాతీయ మహాసభలలో అందజేయనున్నారు. ఈ అవార్డుకు ఎంపికైన సందర్భంగా ఐఎంఏ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ నందకిషోర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుభాష్ చంద్రబోస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి,తక్షణ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జయచంద్ర నాయుడు, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఫణిధర్, రాష్ట్ర శాఖ ఆర్థిక కార్యదర్శి డాక్టర్ తుమ్మల కార్తీక్, నంద్యాల ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ పనీల్ కుమార్ తదితరులు డాక్టర్ రవికృష్ణను అభినందించారు.

# బర్డ్స్ సేవలు ఇలాగే కొనసాగాలి - భూమా

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండలం లోని ముత్యాలపాడు సమీపంలోని గ్రామీణ ప్రాంతంలో బర్డ్స్ స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి ఎంతో మంది పేద విద్యార్థులను తీర్చిదిద్దడం అమోఘమని ఇది మరో వందేళ్ళ పాటు కొనసాగాలని టిడిపి ఆళ్లగడ్డ తెలుగు యువత నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి తెలియజేసారు.బర్డ్స్ ఉన్నత పాఠశాలలో అదనపు భవనాలను ఆయన శుక్రవారం ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులను తీర్చిదిద్దడంలో బర్డ్స్ ఎంతగానో కృషి చేస్తోందని ఈ సంస్థకు భూమా కుటుంబం అండగా నిలిచి సహాయసహకారాలు అందిస్తామని హామి ఇచ్చారు.అనంతరం భూమాను బర్డ్స్ యాజమాన్యం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బర్డ్స్ సంస్థల అధినేత రెవ.పాల్‌రాజారావు,ఎంఈఓ న్యాంతుల్లా,హెచ్ఎం సింధూర, ఎస్పీజీ హెచ్ఎంలు జీవలత,నళిని,అనంతరామసుబ్బారెడ్డి,తాలుకా ప్రయివేటు పాఠశాలల అధ్యక్షులు అమీర్‌భాష,విశ్రాంత డిఎఫ్ఓ చాణిక్య రాజు,టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు అన్సర్‌భాష, మండల కన్వీనర్ లాయర్ నరసింహా రెడ్డి,ఇండ్ల రమణారెడ్డి, బ్రహ్మం,జెట్టి నాగరాజు,మౌళాలి,సురేష్ కుమార్ రెడ్డి,శ్రీనివాస రెడ్డి,శేఖర్‌రెడ్డి,రఘునాథరెడ్డి,శివారెడ్డి, జల్సాగౌస్ పాల్గొన్నారు.




భూమాను సన్మానిస్తున్న బర్డ్స్ యాజమాన్యం

# మహానందీశ్వరుడికి ఘనంగా లక్ష బిల్వార్చన

(మొదటి పేజి తరువాయి)



మహానంది క్షేత్రంలో బిల్వ పత్రాలను సేకరిస్తున్న అధికారులు, దాతలు

ప్రత్యేక వేదపండి తుల వేదమంత్రాలతో బిల్వార్చన కార్యక్రమా న్ని నిర్వహించారు. గోపూజను ప్రత్యేకంగా నిర్వహించారు. ముందుగా బిల్వార్చన దాతలైన రామకృష్ణా విద్యాసంస్థల అధినేత గడ్డం రామ కృష్ణారెడ్డి, విజయకుమారిలచే ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డిచే గణ పతి పూజ, పుణ్యాహవాచనం, ఋత్విగరన పూజలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కంకణదారులను చేశారు. గర్భాల యంలో శ్రీమహానందీశ్వర స్వామివారికి మహాన్యాసపూర్వక ఏకవార రుద్రాభిషేకాన్ని వేదమంత్రాలతో నిర్వహించారు. సాయంకాలం శంఖ పూజలను కన్నుల పండువగా నిర్వహించారు.అనంతరం స్వామివారికి నల్లమల అడవి నుంచి సేకరించిన త్రిదళ బిల్వ పత్రాలతో లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారికి సమర్పించిన బిల్వాలతో ప్రత్యేక అలంకారాలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమాల్లో ఏఈవో మధు, ఆలయ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

**భక్తుల రద్దీ :** మహానంది క్షేత్రంలో కార్తీక మాసం చివరి రోజు కావడంతో వేలాది మంది భక్తులు శ్రీ కామేశ్వరి సమేత మహానందీశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు. శుక్రవారం సుదూర ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు ఆలయంలోని పుష్కరిణిలలో పుణ్య స్నానాలు ఆచరించి క్యూలైన్లల్లో వేచి ఉండి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. మహిళలు కార్తీక దీపాలను వెలిగిస్తూ ప్రత్యేక పూజలను నిర్వహించారు.



స్వామివారి దర్శనంకై క్యూలైన్లలో నిల్చున్న భక్తులు

# మాతృశిశు మరణాల రేటు జీరో స్థాయికి తీసుకునిరండి

## – గర్భిణీ, స్త్రీ, బాలింతలపై దృష్టి సారించండి



వైద్య స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బందితో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** పుట్టిన వెంటనే నవజాత శిశువులు మృత్యువాత పడకుండా నిరంతరాయంగా పిల్లలను సంరక్షించే బాధ్యత వైద్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మేటర్నిటి అండ్ చైల్డ్ సమావేశం జరిగింది. ఈసమావేశంలో డిఎంహెచ్ఓ డాక్టర్ జఫరుల్లా, జిజిహెచ్ గైనకాలజిస్ట్ డాక్టర్ పద్మజ, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ శ్రీదేవి, పోగ్రాం అధికారి డాక్టర్ శ్రీజ, డిఐఓ డాక్టర్ ప్రసన్న, ఐసిడిఎస్ పిడి లీలావతి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీ ప్రసవ సమయంలో అప్పుడే పుట్టిన నవజాత శిశువును సంరక్షించుకోవడంలో మెళుకువలతో కూడిన శిక్షణ ఇవ్వాలని వైద్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బందిని ఆదేశించారు. ప్రసవం తరువాత మాతృ మరణాలు జరిగి పిల్లలను అనాథలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ వ్యవస్థ ఉండి కూడా తల్లిబిడ్డలను సంరక్షించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఇది నా పని ఇది వాళ్ళ పని ఒకరిమీద ఒకరు వేసుకోకుండా సమన్వయంతో పనులు చేసుకుంటూ వెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు. పిల్లలకు గ్రుడ్లు ఇవ్వడంలో పోషణ్ అభియాన్ కిట్ల సరఫరాలో నిర్లక్ష్యపు సమాధానాలు ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. గత సమావేశంలో నాలుగు మాతృ మరణాలు, మూడు శిశు మరణాలు, మూడు శిశు మరణాలు జరిగాయని వచ్చే సమావేశానికి జీరో స్థాయిలో ఉండాలని చెప్పినప్పటికీ ప్రస్తుత క్వార్టర్‌లో మూడు శిశు మరణాలు, ఒక మాతృ మరణం జరగడం బాధాకరమన్నారు. పౌష్టికాహార లోపం, రక్తహీనత, సకాలంలో వైద్యం అందకపోవడం, పుట్టిన వెంటనే సరైన చికిత్స చేయకపోవడం, ముందస్తుగా ప్రసవం వంటి తదితర కారణాలతో మృత్యువాత పడుతున్నారని క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరు మెరుగుపరుచుకుని భవిష్యత్తులో ఎలాంటి మాతృ శిశు మరణాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# చండీయాగంలో పాల్గొన్న మంత్రి బి.సి దంపతులు

## – నందవరం చౌడేశ్వరీదేవి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పణ



అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న దృశ్యం

**బనగానపల్లె, మేజర్‌న్యూస్:** నందవరం సాక్షిమాత శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారి ఆలయం నందు శుక్రవారంనాడు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి వారి సతీమణి బి.సి ఇందిరమ్మలు శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి ఆశిస్సులను అందుకున్నారు. వీరు ఆలయానికి చేరుకోగానే ఆలయ అర్చకులు వేదపండితుల మంత్రోచ్ఛరణతో సంప్రదాయబద్ధంగా స్వాగతం



ఛండీ యాగంలో పాల్గొన్న దృశ్యం

పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో జరుగుతున్న ఛండీ యాగంలో వారు పాల్గొన్నారు. మంత్రి బిసి దంపతులు శాస్త్రోక్తంగా చౌడేశ్వరీదేవి అమ్మవారికి పట్టువస్త్రాలను అందజేశారు. దేవాలయంలో అమ్మవారి దీక్ష తీసుకున్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ ఛైర్మెన్ పి.వి కుమార్ రెడ్డి, ఆలయ ఈ.ఒ కామేశ్వరమ్మ, ఆలయ వేదపండితులు పవన్ కుమార్ శర్మ, ప్రదీప్ కుమార్ శర్మ, రామకృష్ణ శర్మ తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాశీవిశ్వేశ్వరస్వామికి బిల్వార్చన చేస్తున్న మహిళలు

# శ్రీకాశీ విశ్వేశ్వరస్వామికి లక్ష బిల్వార్చన

**నంద్యాలకల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని సంజీవనగర్ కోదండ రామాలయంలో శుక్రవారం కార్తీకమాస ముగింపు పురస్కరించు కుని శ్రీకాశీవిశ్వేశ్వర స్వామికి లక్ష బిల్వార్చన నిర్వహించారు. శ్రీభగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో స్మార్త పండిట్ యాదవల్లి కార్తీకేయ శర్మ అర్చకత్వంలో నిర్వహించారు. లోకకల్యాణం కోసం జరిగిన ఈ దివ్య కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ మహాదేవుని ఆశీస్సులు పొందుతారన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# ప్రతి నిరుపేదకు గృహాలు అందిస్తాం

## ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోట్ల

**డోన్, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాటలకు కట్టుబడి ఉండి, రాష్ట్రంలోని ప్రతి నిరుపేదకు గృహాలు అందిస్తామని ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ స్థలం ఉండి సొంతిల్లు లేనివారు పిఎంఎవై(అర్బన్)2.0 కింద కొత్త గృహాలకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. నూతన గృహాల మంజూరు కొరకు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, స్థలాలున్న వారికి పిఎంఎవై(అర్బన్) కింద కేంద్రం రూ.1.50లక్షలు, రాష్ట్రం రూ.లక్ష మొత్తం రూ.2.50లక్షలు ప్రభుత్వం లబ్దిదారులకు చెల్లించనుందన్నారు. అదేవిధంగా పిఎంఎవై గ్రామీణ్ కింద యూనిట్ ఒక ఇంటి నిర్మాణానికి రూ.1.80లక్షలు ప్రభుత్వం చెల్లిస్తుందని, దరఖాస్తు ఫారంతోపాటు భార్యభర్తల ఇరువురి ఆధార్‌కార్డులతోపాటు రేషన్‌కార్డులను తప్పనిసరిగా గ్రామ, వార్డు సచివాలయాల్లో అందించాలన్నారు. కావున నియోజకవర్గంలోని అర్హులైన వారు వారి పరిధిలోని గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పిఎంఎవై గ్రామీణ్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వెంటనే గృహాలు మంజూరు చేస్తామని, అలాగే పిఎంఎవై అర్బన్ కింద వచ్చే సంవత్సరం నుండి గృహాలు మంజూరు చేస్తామన్నారు.

## వివాదాస్పద వ్యాఖ్యలపై

# కౌన్సిల్‌లో రగడ...!

- గత సమావేశం వివాదాన్ని తెరపైకి తెచ్చిన ఇరుపక్షాలు
- క్షమాపణ చెప్పాలంటూ పట్టుబట్టిన ఇరుపక్షాలు
- ఛైర్మెన్ పోడియం ముందు పోటాపోటీగా భైఠాయింపు
- క్షమాపణ నినాదంతో హోరెత్తిన కౌన్సిల్
- ఇరుపక్షాలు తగ్గకపోవడంతో అర్ధాంతరంగా ముగిసిన సభ

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్:** గత కౌన్సిల్‌లో చెలరేగిన వివాదాన్ని ఇరుపక్షాలు మళ్లీ తవ్వుకోవడంతో శుక్రవారం జరిగిన కౌన్సిల్ సమావేశాన్ని కుదిపేసింది. వైసీపీ, టీడీపీ సభ్యులు గత సమావేశంలో జరిగిన రచ్చపై ఇరువురు క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేస్తూ ఛైర్మెన్ పోడియం ముందు భైఠాయించారు. దీంతో సమావేశం రసాభాసాగా మారింది. రెండు పక్షాలు ఈ అంశంపై పట్టువీడకపోవడంతో ఛైర్మెన్ సమావేశాన్ని అర్ధాంతరంగా ముగించారు. వివరాల్లోకి వెళితే శుక్రవారం ఉదయం 11గంటలకు మున్సిపల్ ఛైర్మెన్ డాక్టర్ కెఎస్.రఘు అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం జరిగింది. ప్రారంభంలోనే 1వ వార్డు వైసీపీ కౌన్సిలర్ నాగేషప్ప మాట్లాడుతూ గత సమావేశంలో ఛైర్మెన్ ను అసభ్యపదాజాలంతో దూషించిన టీడీపీ కౌన్సిలర్ రాందాస్‌గౌడ్ క్షమాపణ చెప్పాలని కోరారు. ఇదే సమయంలో టీడీపీ సభ్యులంతా లేచి గత సమావేశంలో వైసీపీ కౌన్సిలర్ శివప్రసాద్ ఇటీవల పార్టీ ఫిరాయించి టీడీపీలో చేరిన వైసీపీ మహిళ కౌన్సిలర్ల పట్ల ' సిగ్గు లేకుండా పార్టీ మారారు ' అని వాడిన పదాన్ని తెరపైకి తెచ్చారు. దీంతో సమావేశంలో ఇరుపక్షాల అరుపులతో గందరగోళం చోటు చేసుకుంది. ఛైర్మెన్ కలుగుజేసుకొని అజెండాలోని అంశాలు ఆమోదం పొందాక అందరికి మాట్లాడేందుకు అవకాశం కల్పిస్తానని టీడీపీ సభ్యులకు హామీ ఇవ్వడంతో శాంతించి కూర్చున్నారు. ఆ తరువాత అజెండాలోని 29అంశాలతో పాటు టెబుల్ అజెండాను ఆమోదిస్తున్నట్లు వైస్ ఛైర్మెన్ న జీర్ అహ్మద్ ప్రకటించారు. అనంతరం టీడీపీ ఫ్లోర్‌లీడర్ దయాసాగర్ మాట్లాడుతూ రాజకీయాల్లో పార్టీలు మారడం సహజమన్నారు. కానీ గత సమావేశంలో టీడీపీలో చేరిన వైసీపీ మహిళ కౌన్సిలర్ల పట్ల వైసీపీ కౌన్సిలర్ శివప్రసాద్ వాడిన పదాన్ని వెనక్కు తీసుకొని క్షమాపణలు కోరాలని



ఛైర్మెన్ పోడియం ముందు భైఠాయించిన వైసీపీ సభ్యులు

డిమాండ్ చేశారు. ఇదే సమయంలో వైస్ ఛైర్మెన్ నజీర్ అహ్మద్ కలుగజేసుకొని ముందుగా ఛైర్మెన్‌ను అసభ్యంగా దూషించిన టీడీపీ కౌన్సిలర్ రాందాస్‌గౌడ్‌తో క్షమాపణలు చెప్పించాలని, ఆ తరువాత వైసీపీ సభ్యుడు శివప్రసాద్‌తో కూడా క్షమాపణలు చెప్పిస్తామని వెల్లడించారు. అయితే ఇరుపక్షాలు క్షమాపణలు ముందు మీరే చెప్పాలంటూ పట్టుబట్టారు. ఇదే సమయంలో వైస్ ఛైర్మెన్, వైసీపీ కౌన్సిలర్లు వ్యూహాత్మకంగా ఛైర్మెన్ పోడియం ముందు నేలపై భైఠాయిస్తూ టీడీపీ సభ్యలు క్షమాపణలు చెప్పాలని నినాదాలు చేశారు. వెంటనే టీడీపీ సభ్యులు సైతం పోడియం ముందు కూర్చొని వైసీపీ సభ్యులు క్షమాపణలు చెప్పాల్సిందేనంటూ నినదించారు. ఇరుపక్షాల క్షమాపణల నినాదం సమావేశంలో హోరెత్తడం, ఛైర్మెన్ ఇరుపక్షాలు శాంతించి ఎవరి సీట్లలోకి వారు వెళ్లాలని, అందరికి మాట్లాడేందుకు అవకాశం కల్పిస్తానని పదేపదే విజ్ఞప్తి చేసినా ఎవరూ తగ్గలేదు. దీంతో ఛైర్మెన్ బెల్‌కొట్టి సమావేశం ముగించి వెళ్లిపోయారు.

**స్థలదాత హసన్‌బేగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి**

కౌన్సిల్‌లో రచ్చ ప్రారంభం కాకమునుపు వైస్ ఛైర్మెన్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ పట్టణంలో ప్రభుత్వ భవనాల నిర్మాణానికి, పేదలకు కోట్లు విలువజేసే స్థలాలను దానం చేసిన మీర్జా హసన్ బేగ్ విగ్రహాన్ని కర్నూలు రహదారిలోని గోనెగండ్ల సర్కిల్‌లో ఏర్పాటు చేయాలని కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మిగనూరు అభివృద్ధికి ఆద్యుడైన హసన్‌బేగ్‌ను గౌరవించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తు చేశారు. అలాగే



పోటీగా పోడియం ముందు భైఠాయించిన టీడీపీ సభ్యులు

మిలటరీ కాలనీలో ప్రస్తుతం వేస్తున్న రహదారిని కోసిగి రోడ్డు వరకు కొనసాగించాలని సూచించారు. శిల్పా ఏస్టేట్, మిలటరీ కాలనీ రహదారి అభివృద్ధికి పాటుపడ్డ మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి పేరును ఆ రహదారికి పెట్టాలని కోరారు. గతంలో ఈ అంశాన్ని కౌన్సిల్ ఆమోదించినందున కమీషనర్ ఆ దిశగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

**పట్టణాభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే**

ఎమ్మిగనూరు పట్టణాభివృద్ధికి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వరరెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారని టీడీపీ ఫ్లోర్‌లీడర్ దయాసాగర్ అంతకుముందు కౌన్సిల్‌లో కొనియాడారు. ఎమ్మిగనూరు సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తూ ప్రభుత్వం నుండి నిధులను మంజూరు చేయిస్తున్నారని గుర్తు చేశారు. పట్టణంలో శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి గాను రూ.2.64కోట్లతో పైప్‌లైన్ల నిర్మాణానికి నిధులను తీసుకువచ్చారని వెల్లడించారు. అలాగే శ్రీనీలకంఠేశ్వరస్వామి జాతరను వైభవంగా జరిపేందుకు గాను పట్టణాన్ని ముస్తాబు చేసేందుకు చర్యలు తీసుకోవడమే గాక గుంతలమయంగా ఉన్న అన్ని రహదారులను పునఃనిర్మిస్తున్నారని తెలిపారు. పట్టణాబివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు పట్టణ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.